నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | సెప్టెంబర్ 13, 2023 | www.navatelangana.com

హెల్మెట్ ధరిస్తే ప్రమాదం నుంచి బయటపడొచ్చు

● ద్విచక్రవాహనదారులకు ఎస్ఐ కొనారెడ్డి సూచన

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

హెల్మెట్ ధరిస్తే ప్రమాదం నుంచి బయటపడొచ్చునని ఎస్ఐ కొనారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జాతీయ రహదారి పోచారం తండా గేటు వద్ద ఎస్ఐ వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్లు ధరించాలని సూచించారు. దాంతో పాటు వాహనాల ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం ప్రాణంతో చేలాగడటంతో సమానమని అన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల వాహనదారులు సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకుంటారని అన్నారు. వాహనదారులు పాత చాలాన్‌లను తప్పని సరిగా కట్టుకోవాలని ఆదేశించారు. జాతీయ రహదారిపై ప్రయాణం చేస్తున్నప్పుడు అతివేగంతో వాహనాన్ని నడపవద్దని తెలిపారు. తనిఖీలో కానిస్టేబుల్ సాయి శివ, హెూంగార్డ్ అంజి, సంజీవరెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

కస్తూర్బాలో ఫుడ్ పాయిజన్

● 103 మంది విద్యార్థుల అస్వస్థత.. ఈ ఏడాదిలో రెండో ఘటన

● అయినా నిర్లక్ష్యం వీడని అధికారులు

నవతెలంగాణ-భీంగల్

నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ కేంద్రంలోని కుప్పల్ రోడ్డులో గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో 103 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారికి మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.


విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై కలెక్టర్ ఆరా

వివరాలు మెయిన్‌లో..



పెంటకలాన్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బదులు.. స్కూల్ పిల్లలను కూర్చొబెట్టిన అధికారులు... కుమ్మన్‌పల్లిలో ఐకేపీ సీసీ పురుషుడికి బాధ్యతలు అప్పగించడంతో గర్భిణుల విస్మయం

సమ్మెలో అంగన్‌వాడీలు
సెంటర్‌లలో అధికారులు

బిత్తరచూపులు చూస్తున్న పిల్లలు

- కొత్తవారు వస్తుండటంతో అంగన్‌వాడీ కేంద్రాలకు రావడానికి జంకుతున్న చిన్నారులు
- పెంటాకలాన్‌లో స్కూల్ విద్యార్థులను కూర్చొబెట్టిన వైనం
- మరోచోట పురుషుడు ఉండటంతో వెనక్కువెళ్లిపోయిన బాలింతలు, గర్భిణులు
- తూతూమంత్రంగా తెరిచి మూసివేస్తున్న అధికారులు
- సమ్మె ప్రభావం లేదంటూ చూపే యత్నం
- సీఐటీయూ ఆధ్వర్యంలో ఐక్యంగా తిప్పికొడుతున్న అంగన్‌వాడీలు

నవతెలంగాణ-బోధన్

ఏండ్లుగా పని చేస్తున్నా ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనం అమలు చేసి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పెన్షన్ అమలు చేయాలని పలుమార్లు అంగన్‌వాడీలు విన్నవించుకున్నా పాలకులు పట్టించుకోలేదు. 20 రోజులుగా సమ్మె నోటీసు ఇచ్చినా వినిపించుకోలేదు. దీంతో తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కరించుకునేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్‌వాడీలు సమ్మె బాట పట్టారు. అయితే వారి సమ్మెపై ప్రభుత్వం అధికార యంత్రాంగంతో కలిసి ఉక్కుపాదం మోపాలని చూస్తోంది. సెంటర్‌ల తాళాలు పగులగొట్టి అంగన్‌వాడీలో ఐకేపీ వీవోఏలకు, ఆర్పీలకు, పంచాయతీ కార్యదర్శులకు అదనపు పని అప్పగించింది. అయితే సెంటర్‌లలో కొత్తవారు కనిపిస్తుండటంతో అప్పటి వరకు ఆయాలతో, అంగన్‌వాడీ టీచర్‌లో అనుబంధం ఉన్న పిల్లలు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చేందుకు జంకుతు న్నారు. దీంతో కొన్ని సెంటర్‌లలో అధికారులు.. స్కూల్ విద్యార్థులను కూర్చొబెట్టి ఫొటో దింపి తిరిగి పంపిస్తూ సమ్మె ప్రభావం లేదని చూపే ప్రయత్నం చేస్తున్నారు. మరోచోట మగ వ్యక్తి విధులు నిర్వర్తిస్తుండటంతో బాలింతలు, గర్భిణులు బిత్తరపోయారు.

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఐదు ప్రాజెక్టుల పరిధిలో 1365 మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు, 135 మినీ అంగన్‌వాడీలు ఉన్నాయి. వీటి పరిధిలో 85,193 మంది పిల్లలకు, 12,139 మంది గర్భిణులకు, 10,676 మంది బాలింతలకు నిత్యం పౌష్టికాహారం అందుతుంది. అంగన్ వాడీలల్లో పౌష్టికాహారంతో పాటు టీకాలు, వైద్య పరీక్షలు, సలహాలు, పోషన, ఆరోగ్యం, విద్య తదితర సేవలు వారికి అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు అందజేస్తున్నారు. వారందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్‌ల, ఆయాల సమస్యలను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డిమాండ్‌లు..

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. సమాన పనికి సమాన వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్‌లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ5 లక్షలు చెల్లించాలని కోరుతున్నారు. రిటైర్‌మెంట్ తర్వాత జీతంలో సగం పెన్షన్‌గా చెల్లించాలని, అర్హులకు ప్రమోషన్‌లు కల్పించాలని కోరుతూ పలుమార్లు సమ్మె నోటీసు ఇచ్చినా పాలకులు పట్టించుకోలేదు. దీంతో సోమవారం నుంచి సమ్మె బాట పట్టారు.

సమ్మె విచ్చిన్నానికి అధికారుల కుట్రలు

అంగన్వాడీ టీచర్లు వారి సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపడుతుండడంతో ప్రభుత్వం ప్రోద్భలంతో అధికారులు విచ్ఛిన్నం చేసే కుట్రలకు తెరలేపారు. తాళాలు పగులగొట్టి సెంటర్‌లను తెరిచారు. గ్రామాల్లో జీపీ అధికారులకు, పట్టణాలు ఇతర చోట్ల ఐకేపీ వీవోఏలకు, ఆర్పీలకు బాధ్యతలు అప్పగించారు. కొత్తవారు వస్తుండటంతో అంగన్‌వాడీలకు వచ్చేందుకు పిల్లలు జంకుతున్నారు.

మహిళల స్థానంలో పురుషులు

అంగన్‌వాడీ కేంద్రాలను మహిళలు నిర్వహించాల్సి ఉండగా.. సాలూర మండలం కుమ్మన్‌పల్లి గ్రామంలో ఐకెపి మగ సిబ్బందికి అప్పగించారు. దాంతో గర్భిణీ, బాలింతలు తమ సమస్యలు ఎలా చెప్పుకోవాలంటు పలువురు వాపోతున్నారు. మగ సిబ్బందికి అంగన్వాడీ కేంద్రం ఎలా అప్పగిస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పెంటాకలాన్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో కొత్తగా ఐకేపీ సిబ్బంది రావడంతో చిన్నారులు కేంద్రానికి రాలేకపోయారు. దాంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులను కేంద్రానికి రప్పించి కూర్చోబెట్టారు. నిత్యం అంగన్వాడి టీచర్లతో, ఆయమ్మలతో సరదాగా గడిపే పిల్లలు మంగళవారం నుండి కేంద్రాలకు ఐకెపి సిబ్బంది వచ్చి కొత్తగా కనిపిస్తుండటంతో చిన్నారులు బిత్తర చూపులు చూస్తున్నారు. దాంతో పలుచోట్ల చిన్నారులను బలవంతంగా కూర్చోబెట్టి ప్రయత్నాలు జరుగుతు న్నాయి. మంగళవారం అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ పరిస్థితులను సీడీపీఓ జానకి ఆయా మండలాల్లో పర్యటించి పరిశీలించారు.

సమ్మె విచ్ఛిన్నానికి కుట్ర..

అంగన్వాడీలు చేస్తున్న సమ్మెని విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 40 సంవత్సరాలుగా లబ్ధిదారులకు సేవలు అందిస్తూ పౌష్టిక ఆహారం లోపాన్ని, రక్త హీనతను తగ్గించి భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతున్న అంగన్వాడిలకు ప్రభుత్వం ఆదుకోకపోవడం సమంజసం కాదంటున్నారు. సమ్మె విచ్ఛిన్నం చేసే కుట్రలను మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

ఐసీడీఎస్ శాఖకు సంబంధం లేని అనేక పనులను ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్వాడీ టీచర్లు ప్రజలకు అందించడానికి ఎంతో కృషి చేస్తున్నారని అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సమంజసం కాదంటు న్నారు. సమ్మె విచ్చిన్నానికి ప్రభుత్వం ఏదైనా కుట్రలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అంగన్వాడీలు హెచ్చరిస్తున్నారు.

కరోనా టైంలో కూడా కష్టపడ్డం

రాధా..అంగన్‌వాడీ టీచర్

అంగన్‌వాడీ టీచర్లుగా కరోనా కాలంలో సైతం కష్టపడి డ్యూటీలు చేశాం. గవర్నమెంట్ ఏ సర్వే చేయమన్నా ఎన్ని ఇబ్బందులు ఉన్నా భరించి చేశాం. ఎన్నో సంవత్సరాల నుండి అంగన్వాడి టీచర్ గా పని చేస్తున్న ప్రభుత్వం ఇచ్చే జీతం సరిపోవడం లేదు. మా డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి సమ్మెను అణిచివేయాలంటున్నది. ఇది కరెక్ట్ కాదు. ముఖ్యమంత్రి కేసీఆర్ మానవత్వంతో ఆలోచించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

ప్రభుత్వం దిగివచ్చే వరకూ సమ్మె

శంకర్ గౌడ్. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు

అంగన్వాడీ టీచర్లు ఆయాలు చాలిచాలని వేతనంతో పనిచేస్తున్నా ప్రభుత్వం వారి వేతనాలను పెంచడం లేదు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించడానికి అంగన్వాడీ టీచర్లు చేస్తున్న కృషి ఎంత విలువైనది. ఎన్నో సంవత్సరాలుగా అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత ఇతర డిమాండ్ల పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నా పట్టించుకోవడం లేదు. అందుకే అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే కేసీఆర్ ప్రభుత్వం సమ్మెను అణచివేత ప్రయత్నం చేస్తుంది. ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె కొనసాగుతుంది.

ఏ పార్టీ గెలిస్తే బాగుంటది?

● సర్వే షురూ చేసిన పలు సంస్థలు ● ఓటర్లకు ఫోన్ చేస్తూ వివరాల సేకరణ

నవతెలంగాణ-నిజామాబాద్



"సార్/మేడమ్ నమస్కారం. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ గెలిస్తే బాగుంటుంది?, మీరు ఏ పార్టీకి ఓటేయాలను కుంటున్నారు?, ఏ నాయకుడికి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇస్తే బాగుంటుంది?." అంటూ ఓటర్లకు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాయి కొన్ని ఎన్నికల సర్వే సంస్థలు. వారంలో కనీసం రెండు నుంచి మూడు సంస్థలు ఇలా ఓటర్లకు ఫోన్లు చేసి వారి అభిప్రాయాలను తెలుసుకుంటు న్నాయి.

వచ్చేది ఎన్నికల కాలం. ఇప్పటినుంచే ఆ హడావిడి సైతం మొదలైంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు నిత్యం ప్రజల మధ్యన ఉంటున్నారు. ఇతర పార్టీల అభ్యర్థులు వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు ఇప్పటినుంచే కసరత్తు ప్రారంభించారు. అందుకు నిత్యం ప్రజల మధ్యన ఉంటున్నారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం వచ్చే ఎన్నికల్లో పోటీచేసేందుకు బీఆర్ఎస్ పార్టీ కొన్ని మినహా మిగతా స్థానాలు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ కేటాయించిన విషయం తెలిసిందే. ఇక కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకునే వారి నుంచి దరఖాస్తులు సైతం స్వీకరించింది. త్వరలో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఏ అభ్యర్థికి టికెట్ కేటాయిస్తే గెలిచే అవకాశముంది?, ప్రజలు ఎవరికి ఓటు వేయాలని అనుకుంటు న్నారు?, ఇలా అనేక విషయాలు తెలుసుకునేందుకు ఆయా పార్టీలు పలు సంస్థలతో ఎన్నికల సర్వే చేయిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ సంస్థలు నేరుగా ఓటర్లకు ఫోన్ చేసి.. "సార్/మేడమ్ నమస్కారం. మేము ఎన్నికల సర్వే చేస్తున్నాం. ఇప్పుడున్న ప్రభుత్వ పాలన బాగుందా? లేదా?, వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ గెలిస్తే బాగుంటుంది?, మీరు ఎవరికి ఓటు వేయాలని అనుకుంటున్నారు?, ఏ పార్టీ నుంచి ఏ అభ్యర్థి పోటీలో ఉంటే బాగుంటుంది?, మీది ఏ జిల్లా?, ఏ నియోజకవర్గం?, కులం ఏంటి?, మీ ఏజ్ ఎంత?, మీరు ఏం చదువుకున్నారు?," అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాయి. ఈ సమాధానాలు బట్టి ఆయా సంస్థలు వచ్చే ఎన్నికల్లో ఆయా పార్టీలు ఎవరికి టికెట్ ఇస్తే బాగుంటుందో, గెలిచేది ఎవరో తేల్చనున్నాయి.

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో తొమ్మిది అసెంబ్లీ స్థానాలుండగా..

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలున్నాయి. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ, బోధన్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, జుక్కల్ అసెంబ్లీ స్థానాలను అధికార బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్లు కేటాయించింది. కేవలం కామారెడ్డి స్థానం నుంచి విప్ గంప గోవర్ధన్‌కు కాకుండా సీఎం కేసీఆర్ పోటీ చేయనున్నారు. ఇక కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి ఒక్కో నియోజకవర్గంలో ఇద్దరు లేదా ముగ్గురు అంతకన్న ఎక్కువమంది ఎమ్మెల్యే టికెట్ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ రెండు పార్టీలు ఇంకా టికెట్లు ఖరారు చేయనందున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో ఎవరు గెలిచే అవకాశముంది?, ఓటర్లు ఎమ్మెల్యేగా ఏ అభ్యర్థి ఉండాలనుకుంటున్నారు? అనే విషయాలను రాబట్టేందుకు నేరుగా ఓటర్లకు సర్వే సంస్థల నుంచి ఫోన్లు చేయిస్తూ.. అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. అయితే పూర్తి అవగాహన ఉన్న ఓటర్లు సరైన అభిప్రాయం వెల్లడిస్తున్నారు. మరికొందరేమో సరైన సమాధానం ఇవ్వకుండా ఫోన్లు కట్ చేస్తున్నారు. ఇంకొందరేమో ఏ పార్టీకి వ్యతిరేకంగా చెబితే ఏమవుతుందో అనే ఆందోళనతో ఏం సమాధానం ఇవ్వకుండా స్తబ్దుగా ఉండిపోతున్నారు. ఓటర్లకు వారంలో కనీసం రెండు నుంచి మూడు ఎన్నికల సర్వే సంస్థలు ఫోన్లు చేస్తూ అభిప్రాయాలను రాబడుతున్నాయి. ఏది ఏమైనా ఈ సర్వేలతో జిల్లాలో ఎన్నికల వేడి మొదలైందని తెలుస్తోంది.

చినుకుపడితే చీకటి

● కరక్‌వాడి 11 కెవి ఫీడర్ గ్రామస్తులు ఆవేదన


నవతెలంగాణ-గాంధారి


సబ్‌స్టేషన్‌కు వచ్చిన గ్రామస్తులు

గాంధారి మండలంలోని జువ్వాడి సబ్ స్టేషన్ లో ఉన్నటువంటి కరక్ వాడి 11 కె.వి విద్యుత్ లైన్లు చిన్న వర్షానికే ట్రిప్ అవుతున్నాయి. దీంతో గ్రామాల్లో గాఢందకారం నెలకొం టుంది. ఈ సబ్ స్టేషన్ లో ముఖ్యంగా 11 కె.వి ఫీడర్ ఒకటి ఉంది. ఈ లైన్ పరిస్థితి మరి దారుణం. చిన్న చినుకులు పడినా, కొంచెం చిన్న గాలి వీచినా, ఫీడర్‌కు కరెంటు లేకుండా పోతుంది. ప్రతి సంవత్సరం వర్ష కాలం ప్రారంభం అయ్యింది అంటే ఈ గ్రామాలకు గుడిమేట్, భూర్గుల్, కరక్ వాడి, బొప్పాజీవాడి, పంతుల్ నాయక్ తండా, సోమ్లా నాయక్ తండా వాసులకు కరెంట్ కష్టాలు మొదలైనట్లే. ఇక భారీ వర్షాలకు అయితే మరీదారుణంగా ఉంది ఉదయం నుంచి సాయంత్రం దాకా కరెంటుబాగానే ఉంటున్న, అర్ధరాత్రి అయితే చాలు కరెంటు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ ఫీడర్ కింద ఉన్నటువంటి గ్రామాలలో నివసిస్తున్నటు వంటి ప్రజలు కరెంటు లేక, దోమలతో, ఈగలతో చాలా సతమతమ వుతున్నారు. నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇటీవల కరక్‌వాడీ గ్రామస్తులు సబ్‌స్టేషన్‌ను సైతం ముట్టడించారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని ట్రిప్ కాకుండా చూడాలని, కరెంట్ నిరంతరాయంగా సరఫరా చేయాలని కోరుతున్నారు.

ఎంపీపీని సన్మానించిన జీపీ కార్యదర్శులు

నవతెలంగాణ-రామారెడ్డి


ఎంపీపీని సన్మానిస్తున్న జీపీ కార్యదర్శులు

స్థానిక ఎంపీపీ నారెడ్డి దశరథరెడ్డిని మండల పంచాయతీ కార్యదర్శులు మంగళవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు, ఉద్యోగులుగా గుర్తించడానికి కృషి చేసిన ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అరవింద్ రెడ్డి, రాజేష్, నరేష్, రవి, రాజేష్, మౌనిక, శోభ, లావణ్య, స్వర్ణలత, హరిలత, బాలరాజు, జనార్దన్, క్రాంతి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

తాళాలు పగులగొడుతున్నారు
చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

● ఏసీపీకి సీఐటీయూ, అంగన్‌వాడీల ఫిర్యాదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను పగలగొడుతున్నారని, ఎక్కడైతే పగలగొడుతున్నారో అక్కడ వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ టీచర్‌లు కోరారు. మంగళవారం నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్ ను అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు ఆయాలు ప్రతి ఒక్కరు తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని అయితే కొంతమంది ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తమ అంగన్వాడి కేంద్రాల తాళాలను పగలగొడుతున్నారని వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వప్న ఏడబ్ల్యూటి అర్సపల్లి విజయ ఏడబ్ల్యూటి, సాయమ్మ ఏ డబ్ల్యూ హెచ్, ఆటోనగర్ షయనాజ్ ఏడబ్ల్యూటి, ముజాహిద్ నగర్ జాకియ బేగం ఏడబ్ల్యూటి, ఫర్హాత్ బేగం ఏడబ్ల్యుహెచ్, పాముల బస్తి ప్రేమ్‌కుమారి ఏడబ్ల్యూ హెచ్, తదితరులు పాల్గొన్నారు.


ఏసీపీకి ఫిర్యాదు చేస్తున్న అంగన్‌వాడీలు, సీఐటీయూ నాయకులు

జాబ్‌మేళా.. నిరంతరం

● ఉద్యోగ కల్పనే లక్ష్యం : మంత్రి వేముల

నవతెలంగాణ-వేల్పూర్


నిరుద్యోగ యువతులతో మాట్లాడుతున్న మంత్రి వేముల

బాల్కొండ నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఇది నిరంతరం కొనసాగనున్నట్టు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేల్పూర్ మండలంలోని లక్కోరా ఏఎన్జీ ఫంక్షన్ హాల్‌లో బాల్కొండ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకుల కోసం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. 73 కంపెనీలు ఈ జాబ్ మేళాలో ఇంటర్వ్యూలు నిర్వహించగా 4,300 మంది ఇంటర్వ్యూకు హాజరు అయినట్టు తెలిపారు. 1236 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అందులో 751 మందికి అక్కడే అపాయింట్మెంట్ లెటర్ అందుకున్నారు. మిగతా 485 మంది రెండు రోజుల్లో హైదరాబాద్‌లో ఆయా కంపెనీల నుండి ఆఫర్ లెటర్ అందుకోనున్నారు. 9 ఏళ్లలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేశానని తెలిపారు. ప్రస్తుతం యువతకు ఉద్యోగాలు కల్పించే లక్షంతో జాబ్ మేళా చేపట్టినట్లు తెలిపారు. ఇది రాజకీయ ప్రయోజనం కోసం చేసిన పని కాదని, రాజకీయాలకు అతీతంగా జాబ్ మేళా ఉంటుందన్నారు. ఇలాంటి జాబ్ మేళాలు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధు శేఖర్, రైతు నాయకుడు కోటపాటి నర్సింహ నాయుడు, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్లాసులు పంపిణీ

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ సేవా ఆధ్వర్యంలో విద్యార్థుల సౌకర్యార్థం స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ కన్వీనర్ పూదోట రవికిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో రాగిజావ పంపిణీ చేసిందని దానిని విద్యార్థులు సౌకర్యవంతంగా సేవిండానికి 400 స్టీల్ గ్లాసులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు పాండు రంగారావు, కార్యదర్శి బాలగంగాధర్ రావు, ఆదినారాయణ, పి.ఆర్.వో పాపారావు, సాంబశివరావు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని ఖానాపూర్ గ్రామంలో మంగళవారం కల్యాణ లక్ష్మి చెక్కును లబ్ధిదారులు రులు సుద్ధపల్లి పోసానికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సింగిరెడ్డి మోహన్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి హయాంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో. యూత్ అధ్యక్షుడు డా,నరేందర్, సంతోష్, ప్రభాకార్, మోహన్, శ్రీను,రాజనర్సయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మిర్దాపల్లి గ్రామంలో..,

మండలంలోని మిర్దాపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ సౌడ మధువర్మ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం గంగారెడ్డి, సొసైటీ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, గంగారెడ్డి, సజిత్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-మోర్తాడ్


ఘటనాస్థలంలో గాయపడ్డ వ్యక్తులు

మండల కేంద్రంలో జాతీయ రహదారి 63 పై ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు అయ్యాయి. మంగళవారం జరిగిన ప్రమాదంలో వ్యతిరేక దిశలో స్కూటీపై అతివేగంగా ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొనడంతో రెండు వాహనాలపై ఉన్న వారికి గాయాలయ్యాయి. ముగ్గురికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఒకరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయాల పాలైన వారందరిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తరలించారు.

మానసిక వికాసాన్ని అందిస్తేనే విద్యార్థి ఎదుగుదల


ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న వీడీసీ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యార్థులకు చదువుతో పాటు సంపూర్ణ మానసిక వికాసాన్ని అందించినపుడే విద్యార్థి పరిపూర్ణంగా ఎదుగుతాడని మంథని సర్పంచ్ పుట్టింటి లింబారెడ్డి అన్నారు. మండలంలోని మంథని ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్న సందర్భంగా గ్రామస్తులు , గ్రామ అభివృద్ధి కమిటీ మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు పాఠశాల కు చేసిన సేవలు గ్రామస్తులు, విద్యార్థులు కొనియాడారు. విద్యార్థులు కూడా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు శ్రావణ్ , సభ్యులు , బి.ఆర్.యస్ గ్రామ అధ్యక్షులు అజయ్, యువజన సంఘ సభ్యులు , ప్రధానోపాధ్యాయులు శ్యామలబాయి, ఉపాధ్యాయులు భూమే శ్వర్, మల్లేశ్, పోశెట్టి పాల్గొన్నారు.

కొత్త ఓటర్ల నమోదు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేయించాలన్న రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు కొత్త ఓటర్లను నమోదు చేయించారు. మంగళవారం గ్రామంలో మంత్రి ప్రశాంతి రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటికి బిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా 18 సంవత్సరాలు నిండి ఓటర్‌గా నమోదు చేయించుకొని యువతి యువకులను గుర్తించి, వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేయించారు. పలువురు యువతి యువకుల దరఖాస్తులను తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్‌కు అప్పగించి కొత్త ఓటర్లుగా నమోదు చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం స్వామి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, ఉప సర్పంచ్ చిన్న గంగారం, టిఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు హైమద్ హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింత గణేష్, యూత్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రఘు, నాయకులు పాల్గొన్నారు.

అటవీ అమరవీరులకు నివాళి


అమరవీరులకు నివాళ్లు అర్పిస్తున్న ఫారెస్టు సిబ్బంది

నవతెలంగాణ-ఆర్మూర్

డివిజన్ లోని అటవీ రేంజ్ కార్యాలయంలో సోమవారం జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ భవాని శంకర్ మాట్లాడుతూ అటవీ సంపదలను కాపాడడంలో అసువులు బాసిన 23 మంది అటవీ అమరవీరులను స్మరించుకున్నారు. విధి నిర్వహణలో అమరులైన అటవీ క్షేత్రాధికారి గంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాస్, మాధవి, ఫారెస్టు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మర్కజ్ కమిటీ సభ్యులకు సన్మానం


మర్కజ్ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు, అధికారులు

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మర్కజ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ షాహిద్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కమిటీ కార్యవర్గ సభ్యులు మంగళవారం మండల అధికారులను, ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద నూతనంగా ఎన్నికైన సభ్యులను బీఆర్ఎస్ నాయకులు, అధికారులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వై.లింగాగౌడ్,కన్న పోశెట్టి, షేక్ .రహిమొద్దీన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్, సూపరింటెండెంట్ రమణ, ఉపసర్పంచ్ షేక్ వాహబ్, వార్డు సభ్యులు రియాజ్ అలీ,మండల కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, మర్కజ్ కమిటీ సభ్యులు యూనుస్, ఎంఐఎం నాయకులు అతిక్, తదితరులు పాల్గొన్నారు.

9.5 జిపిఏ వచ్చిన విద్యార్థులకు ఆర్థిక సహాయం

- టీచర్లకు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


ఆర్థికసాయం అందజేస్తున్న తిరుపతిరెడ్డి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో పాటుకూరి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో 10వ తరగతిలో 9.5 జిపి ఏ వచ్చిన వెన్నెల, వైశాలి, వైష్ణవికి ముగ్గురికి కలిపి 10వేల రూపాయల ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. అనంతరం ఇన్చార్జి ఎంఈఓ శ్రీనివాసును, టీచర్ల ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కం బాలకిషన్ చంద్రకళ, ఎంపీటీసీలు సతీష్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించకపోతే
బీఆర్ఎస్ ప్రభుత్వ పతనం తప్పదు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్
- అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టిన వారిపై ఫిర్యాదు


కంతేశ్వర్: మాట్లాడుతున్న నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ ల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించినా, వారి డిమాండ్లను పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్ వద్ద రెండో రోజు సమ్మె శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గత నెలలో స్వయంగా మంత్రే యూనియన్ లతో చర్చలు జరిపారని అన్నారు. చర్చల్లో అంగీకరించిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని, ఎటువంటి షరతులు లేకుండా మినీ టీచర్స్‌ను మెయిన్ టీచర్స్‌గా గుర్తిస్తామన్న హామీని విస్మరించిందని తెలిపారు. షరతులతో మినీ లను మెయిన్ టీచర్స్‌గా గుర్తిస్తామని సర్క్యులర్ విడుదల చేశారని అన్నారు. స్వయంగా మంత్రే చర్చల్లో ఇచ్చిన హామీలకు దిక్కే లేకుండా పోయిందన్నారు. వేతనాలు పెంపుదల, పర్మినెంట్, ప్రమాద బీమా, జీతంలో సగం పెన్షన్ గా ఇవ్వడం వంటి సమస్యలపై దాతవేత ధోరణి తో ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు పడరాని పాట్లు పడుతున్నారని తెలిపారు. ఇటీవలే సమ్మె లు చేసి వేతనాలు పెంచుకున్న పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజనం కార్మికులు, ఐకెపి విఓఏలతో అంగన్వాడీ సెంటర్లను నడపడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ ప్రయత్నాలను విరమించుకోకపోతే వారందరినీ అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. ధనిక రాష్ట్రం గా గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.తెలంగాణా దశాబ్ది ఉత్సవాల పేరిట కోటాను కోట్ల రూపాయల ను వృధాగా ఖర్చు చేసిన ప్రభుత్వానికి అంగన్‌వాడిల వేతనాలు భారంగా మారాయా అని ప్రశ్నించారు. ఐసిడిఎస్ కి సంబంధం లేని అనేక బాధ్యతలను అంగన్వాడీ లకు అప్పగిస్తూ పని భారాన్ని పెంచుతున్నారని అన్నారు. సర్వేలు, బిఎల్ ఓ డ్యూటీలు చేయాలన్నా అంగన్వాడీ లే దిక్కు తప్ప మరొకరు కాదని అన్నారు.సమ్మె పట్ల అధికారులు దూకుడుగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ, రాజ సులోచన, వాణి, జరీనా, సరిత, సునీత, శివరాజమ్మ, సుజాత, రాధిక, స్వప్న, విజయ, రేణుక, సందీప, గోదావరి, స్రవంతి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు సునీల్ కుమార్ మద్దతు

కమ్మర్‌పల్లి: తమ సమస్యల పరిష్కారం కోరుతూ మండల కేంద్రంలోని హస కొత్తూర్ చౌరస్తా వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ మద్దతు తెలిపారు. మంగళవారం ఆయన వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తుందన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు. అదనపు పని భారం తగ్గించాలన్నారు. రూ.26 వేల వేతనం అందించాలన్నారు. అంగన్వాడి ఉద్యోగుల కోరిక గొంతెమ్మ కోరిక కాదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, కార్యదర్శి తక్కురు దేవేందర్, నాయకులు పాలెపు నరసయ్య, నల్ల గణేష్ గుప్తా, పడిగల ప్రవీణ్, అవారి సత్యం, సాయికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.


జక్రాన్‌పల్లి : ఫిర్యాదు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా సోమవారం అంగన్‌వాడీ పాఠశాలల తాళాలు పగలగొట్టిన వారిపై ఎస్సై తిరుపతికి అంగన్వాడీలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీల యూనియన్ అధ్యక్షురాలు గోదావరి మాట్లాడుతూ.. తమ సమస్యలను పరిష్కరిస్తూ తమకు 26 వేల వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని తాసిల్దార్ ఆఫీస్ ముందు రెండొవ రోజు మండలంలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు నిరసన వ్యక్తం చేశారు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తమని ప్రభుత్వం ఉద్యోగుల గుర్తించాలని, వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

ముప్కాల్: మండలంలోని అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెకు దిగారు. ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద భీమ రూ.5 లక్షల రూపాయల ప్రకటించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. సమ్మెలో అంగన్ వాడి టీచర్లు వసంత, అమినా బేగం, వాణి, జ్యోతి, వరలక్ష్మీ, పద్మ, భాగ్యలక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు..


కమ్మర్‌పల్లి : సమ్మెకు మద్దతు తెలుపుతున్న సునీల్ కుమార్, నాయకులు


మోపాల్‌లో..


ముప్కాల్‌లో..

మహిళల ఆరోగ్య సంరక్షణ సేవలకే 'ఆరోగ్య మహిళ'

- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుదర్శనం
- చౌట్‌పల్లి పిహెచ్‌సీలో ఆరోగ్య మహిళ ప్రారంభం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో

తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు సరైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుకే ప్రభుత్వం ఆరోగ్య మహిళ పేరుతో సమగ్ర మహిళ ఆరోగ్య పథకం ప్రవేశపెట్టిందని, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుదర్శనం అన్నారు. మండలంలోని చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆయన సర్పంచ్ మారు శంకర్‌తో కలిసి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుదర్శనం మాట్లాడుతూ..... ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా సరైన స్క్రీనింగ్, వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణ- చికిత్స, మందుల పంపిణీ ఫాలో అప్ సేవలు అందించబడతాయన్నారు. ఆరోగ్య మహిళా పథకంలో అన్ని వయస్సులలో గల మహిళలకు 8 రకాల సర్వీస్ ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయన్నారు. డయాగ్నొస్టిక్స్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్ర నాళ ఇన్ఫెక్షన్, కుటుంబ నియంత్రణ, మోనోపాజ్ నిర్వహణ, లైంగిక వ్యాధులు నిర్వహణ, శరీర బరువు నిర్వహణ మొదలగు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ ఓ డాక్టర్ రమేష్ పర్యవేక్షణలో 23 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సుప్రియ, ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, సిటీ పవన్, ఫార్మసిస్టు రవి, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

ఎమ్మెల్యేను కోరిన రజక సంఘం సభ్యులు

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం జరిగిన సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రజక సంఘ కమ్యూనిటీ భవనం కోసం మంచిప్ప రజక సంఘ సభ్యులు వినతిపత్రం అందజేశారు. రజకుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు కార్యక్రమంలో మంచిప్ప ఉపసర్పంచ్ జగదీష్, సాయిరాం, మంచిప్ప విలేజ్ కమిటీ అధ్యక్షుడు నవీన్, ఎంపీటీసికోఆప్షన్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

కక్ష పూరితంగానే చంద్రబాబు అరెస్ట్

- టీడీపీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన దీక్ష

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న నాయకులు

తెలంగాణ తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళవారం నిజామాబాద్ నగరంలోని పూలాంగ్ చౌరస్తాలోగల అంబేద్కర్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా అధ్యక్షులు దేగాం యదాగౌడ్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టు చేశారన్నారు. సైకో జగన్ తన తను చేసిన అక్రమాలను అవినీతిని కప్పిపుచ్చుకుంటూ తను 16 నెలలు జైలులో ఉండడంతో కక్షపూరితంగా నారా చంద్రబాబు నాయుడు మీద కక్ష పెంచుకొని బురద జల్లాలని దురుద్దేశంతో వ్యవస్థలను అడ్డుపెట్టుకొని కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ 2021లో ముగిసిన కేసును, ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండా అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని అన్నారు. నిన్న రోజా పెట్టిన ప్రెస్ మీట్‌లో నారా లోకేష్, మరియు అచ్చ నాయుడును కూడా వదిలిపెట్ట మంటూ అన్నారని తెలిపారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని, ఆయన నిజాయితీగా బయటకు వస్తారని అన్నారు. ఎన్నికలలో ఓడిపోతానని భయంతో, లేనిపోని కేసులు పెట్టి జైలు పాలు చేయాలని చూస్తే తెలుగు ప్రజలు ఊరుకోరని వచ్చే ఎలక్షన్లో ఓటుతో బుద్ధి చెబుతామని అన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, పార్లమెంట్ కమిటీ నాయకులు రేంజర్ల సురేష్, అక్కినపల్లి కాశీనాథం, జ్యోతి నారాయణ, మోహన్ దాస్, బ్రహ్మానంద చారి, షేక్ అహ్మద్, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ మహంకాళి రాజన్న, నిజామాబాద్ రూరల్ ఇంచార్జ్ నాగేశ్వరరావు, అనుబంధ సంఘ అధ్యక్షులు తెలుగు యువత శ్రీనివాస్ బాబు, బీసీ అనుబంధ సంఘం దంతాల ఆనంద్, బిజినెస్ సెల్ బొబ్బ నరసింహ, మైనారిటీ నాయకులు షేక్ ఫెరోస్, సాంస్కృతిక విభాగం నాయకులు జనార్ధన్ చారి, రాష్ట్ర అనుబంధ కమిటీ నాయకులు కోయెడీ నర్సింలు, సంజయ్, బోధన్ మండల పట్టణ అధ్యక్షులు కృష్ణారెడ్డి, భాస్కర్ రావు, అర్బన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.


చిటిమిల్ల హరిప్రసాద్ ఆర్యవైశ్య జూనియర్ కళాశాల భూములపై విచారణ చేయించాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

చిటిమిల్ల హరిప్రసాద్ ఆర్యవైశ్య జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం బోర్గం (పి) వద్ద ఉన్న భూములపై తక్షణమే ప్రభుత్వం విచారణ జరిపించాలని పిడిఎస్‌యూ నగర ఉపాధ్యక్షులు సునీల్, దేవిక డిమాండ్ చేశారు. ఎల్లమ్మ గుట్టలో ఉన్న దక్షిణ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిటిమిల్ల హరిప్రసాద్ ఆర్యవైశ్య జూనియర్ కళాశాల కోసం 1992లో 4 ఎకరాల 22 గుంటలు ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసారని, 1994లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి శంకుస్థాపన చేసారని, ఇప్పటి వరకు కళాశాల నిర్మించలేదని తెలిపారు. కాలేజీ ఏర్పాటుకు కోసం ఉన్న భూములను కొంత మంది వ్యక్తులు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకొని కబ్జా చేయటం సరికాదని అన్నారు. కళాశాల భూములపై ప్రభుత్వం విచారణ జరిపించాలని, కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, భూములను కళాశాల నిర్మాణానికి వాడాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనా కార్యక్రమలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పవన్ , రవీందర్, శివసాయి, మణికంఠ, రంజిత్, లహరి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణ పట్ల అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి


వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు శంకర్

ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలని మండల ఆరోగ్య విస్తరణాధికారి వైశంకర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్‌వాయి పరిధిలోని చాంద్రయన్ పల్లి ఉప కేంద్రంలోని ఎత్తుతాండాలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ హెల్త్ స్వచ్ఛంద సంస్థ, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రక్తహీనత, హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై. శంకర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం 11 నుండి 14 గ్రాముల వరకు ఉండాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు ఒక గుడ్డు తినాలని, పాలు తాగాలని తెలిపారు. అధిక ఐరన్ గల మునగ ఆకులు, మునగ కాడలు, కరివేపాకు, తాజా ఆకుకూరలు, కూరగాయలు, బెల్లం, పల్లీల పట్టిలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుందనే విషయాన్ని ఒకరికొకరు చర్చించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త ఉదయ, ఆశా కార్యకర్తలు రెనా, అనిత ,స్నేహ సొసైటీ సభ్యులు భాగ్యలక్ష్మి, మమత అంగన్వాడీ టీచర్ వినోద, ఉపసర్పంచ్ బోండా నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ప్లేట్లను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ద్వారా ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఏదో ఒక రూపంలో సేవలను అందిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్ తెలిపారు. ఉపాధ్యాయ బృందం లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ కట్ట మహేష్ యాదవ్, ట్రెజరర్ జక్కుల రాము, సభ్యులు, ప్రధానోపాధ్యాయులు రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
బుధవారం | సెప్టెంబర్ 13, 2023 | www.navatelangana.com

వర్షం నీటితో నిండిన ప్రభుత్వ కార్యాలయం

నవతెలంగాణ-రెంజల్



మండలంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి తహసీల్దార్ కార్యాలయం ఆవరణతోపాటు, ఐకేపీ కార్యాలయం ఆవరణ నీటితో నిండింది. దీంతో అక్కడికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆవరణ మొత్తం నీటితో నిండిపోవడంతో కార్యాలయంలో తమ పనులు చేసుకోవడానికి విచ్చేసిన ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఆవరణలో మొరం పనులు చేపట్టి చదును చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రధాన రోడ్డుపై గుంతలు

పూడ్చాలని వేడుకోలు

నవతెలంగాణ-రెంజల్



మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో వర్షానికి నీరు నిండిపోవడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రెంజల్ లిఫ్ట్ కాల్వ పక్కనే ఉన్న ప్రధాన రోడ్డుపై గుంతలు ఏర్పడి నీరు నిండుకుంది. దీంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతు పనులను జరిపించాలని స్థానికులు కోరుతున్నారు.

రూ.26 వేల వేతనం ఇవ్వాలి

- రెండో రోజుకు అంగన్‌వాడీల సమ్మె
- అంగన్వాడీ కేంద్రాల తాళాలు ధ్వంసం చేయడంపై పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-విలేకరుల బృందం

తమ న్యాయమైన సమస్యలను సర్కారు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది.



వర్ని : సమ్మెలో పాల్గొన్న రమేష్‌బాబు



భిక్కనూర్‌లో సమ్మెలో పాల్గొన్న చంద్రశేఖర్

అంగన్వాడీ టీచర్లకు పిక్స్‌డ్ వేతనాలు ఇవ్వాలి..

వర్ని : అంగన్వాడీ టీచర్లకు పిక్స్‌డ్ వేతనాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్ల సమ్మె రెండవ రోజులో భాగంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యోగులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ టీచర్లకు ఫిక్స్‌డ్ వేతనాలు రూ.26వేలు చెల్లించాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తూ అరెస్టులు చేయడం సిగ్గుచేటని అన్నారు. అరెస్టులు చేసిన అంగన్వాడీలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్ల సమ్మెకు మద్దతుగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ సమ్మెలో సిఐటియు కార్యదర్శి నన్నేసాబ్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి..

భిక్కనూర్ : అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లకు మద్దతుగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మంగళవారం సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ల వేతనం 26000 ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఆరోగ్య భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పది లక్షలు, హెల్పర్లకు 5 చెల్లించాలని డిమాండ్ చేశారు. న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని లేనిచో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అంగన్వాడీ టీచర్లు, సిఐటియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26,000లు ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కుమారస్వామి, అంగన్వాడీ టీచర్లు లావణ్య, రేణుక, గంగామణి, విక్టోరియా రాణి, అనీస్, పద్మ, అనిత, సవిత, శ్యామల, కవిత, స్వర్ణలత, రాధిక, జయసుధ, మేరీ, తారతో పాటు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

కేంద్రాల తాళాలు ధ్వంసం చేయడంపై పోలీసులకు ఫిర్యాదు..

అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి సెంటర్లను ప్రారంభించడం సిగ్గుచేటని శంకర్‌గౌడ్ అన్నారు. అధికారులు అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టి సెంటర్లను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. తమ న్యాయమైన సమస్యలను తీర్చడంలో సర్కారు విఫలమైందని అందువల్లనే సమ్మెబాట పట్టాల్సి వచ్చిందన్నారు. ఐసీడీఎస్ అధికారులు అత్యుత్సాహంతో పంచాయతీ సిబ్బందికి, మెప్మా సిబ్బందికి సెంటర్లు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేస్తూ, కేంద్రాల తాళాలు పగులకొడుతూ తీసుకుంటున్న చర్యలు అమానవీయమని అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ తీసుకొని అంగన్వాడీ టీచర్ల, ఆయాల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

తాళాలు పగులగొట్టడం ప్రజాస్వామ్యానికి హేతుబద్ధం

పిట్లం : అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కనీస డిమాండ్లకై రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె బాట పట్టి పోరాటం సాగిస్తుంటే సెంటర్ల తాళాలు పగులగొట్టడం ప్రజాస్వామ్యానికి హేతుబద్ధమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కలీం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయా గ్రామాల అంగ న్వాడి సెంటర్ల తాళాలను పగులగొట్టిన గుర్తు తెలియని వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని అంగన్వాడీ టీచర్లతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, తదితర సౌకర్యాలను అమలు చేయాలనే ఉద్దేశంతో సమ్మెబాట పట్టారన్నారు. దేశంలోని అతిపెద్ద న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ప్రభుత్వ రంగంలో పనిచేసే ప్రతి కార్మికుడికి 26వేల రూపాయలను కనీస వేతనంగా ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించి నప్పటికీ ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని విమ ర్శించారు. కాగా బాన్సువాడ ప్రాజెక్టు పరిధిలోని ఆయా మండ లంలోని గ్రామాల అంగన్వాడి సెంటర్లలో ఎవరు లేని సమ యంలో గుర్తుతెలియని వ్యక్తులు సెంటర్ల తాళాలు పగలగొట్టారు. తాళాలు పగులగొట్టిన వారిపై చట్టరీత్య చర్యలు చేపట్టాలని స్థానిక ఎస్సై విజయ్ కొండకు ఫిర్యాదు చేశారు.



పిట్లం : మాట్లాడుతున్న ఎండీ కలీం



బోధన్ : పోలీసులకు ఫిర్యాదు

గాంధారి : అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని అన్ని గ్రామాలు అంగన్వాడీ టీచర్లు మండల పరిషత్ కార్యాలయం ఆవ ణలో సోమవారం నుంచి నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలు పరిష్క రించేవరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని వారు తెలిపారు.

తెలంగాణ జన సమితి మద్దతు

లింగంపేట్ : అంగన్వాడి కార్యకర్తలు తమ డిమాండ్లు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ తెలంగాణ జన సమితి పార్టీ డా.నిజ్జన రమేష్ సమ్మె శిబిరాన్ని సందర్శించారు. వారి నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు హసీనా బేగం, భూమయ్య, ఆకుల రాములు పాల్గొన్నారు.

జుక్కల్ పీఆర్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-జుక్కల్

జుక్కల్ మండల కేంద్రంలో మండల పరిషత్ అధ్యక్షులు సుర్నార్ యశోదా చేతుల మీదుగా మంగళవారం పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించినట్టు డీఈఈ రవింద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి యశోదా మాట్లాడుతూ.. మారుమూల ప్రాతం జుక్కల్‌లో పీఆర్ సబ్ డివిజన్ ఆఫీస్‌ను ప్రారంబించుకోవడం వలన ఇక్కడి మండలాల ప్రజలకు పీఆర్ అధికారులు అందుబాటులో ఉండి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తారని తెలిపారు. దూరం తగ్గి సమయం వృథా కాకుండా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం డీఈఈని స్థానిక ప్రజాప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాములు, విండో చైర్మెన్ శివానంద్, పెద్దకొడప్‌గల్ ఎంపిపి ప్రతాప్ రెడ్డి, జుక్కల్ వైస్ ఎంపిపి ఉమాకాంత్ దేశాయి, మద్నూర్ విండో చైర్మెన్ శ్రీనివాస్, సర్పంచులు కపిల్ పటేల్, దినేష్, గొల్ల హన్మండ్లు, రవిపటేల్, సంజీవ్, మాజీ ఏఎంసీ చైర్మెన్ సాయాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్ పటేల్, శివాజీ పటేల్, హన్మంత్, పీఆర్ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన బోధన్ ఏడీఏ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో బోధన్ ఏడీఏ సంతోష్ కుమార్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరి పంటకు బ్యాక్టీరియా, ఎండు ఆకు తెగులు సోకిందని, వీటి నివారణకై పలు సూచనలను ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారిని కవిత, రైతులు జలయ్య, మైని చిన్నరాజు, విశ్వనాథ్, రాజు, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మదన్ మోహన్ ఆధ్వర్యంలో చేరికలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని ఆడివిలింగాల గ్రామానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అడివిలింగాల గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు శివగౌడ్ మాజి సర్పంచ్, జనార్దన్, వార్డ్ మెంబర్, నాగరాజు, లక్ష్మినారాయణ టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో అంగన్వాడీ కార్యకర్తల ఫిర్యాదు

నవతెలంగాణ-బిచ్కుంద

తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గత రెండు మూడు రోజులుగా సమ్మె చేస్తుండడంతో మండలంలో ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ సెంటర్ల తాళాలు కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టారని మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో అంగన్వాడీ కార్యకర్తలు ఎస్సై మురళికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ తమ పనికి తగ్గట్టు వేతనం పెంచాలని గత నెల రోజుల క్రితం సంబంధిత జిల్లా అధికారులకు, సిడిపిఓ సూపర్వైజర్లకు సమ్మె నోటీసు ఇచ్చామని తమ సమ్మెను నిర్వీర్యం చేయడానికి గుర్తుతెలియని వ్యక్తులు అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టారన్నారు. సిఐటియు నాయకులు సురేష్ గోండ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల ఆయాల వేతనాలు పెంచే వరకు సమ్మె కొనసాగిస్తామని న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

ఉచిత డ్రైవింగ్ మేళాకు విశేష స్పందన

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే షకీల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన వస్తుంది. నియోజకవర్గ పరిధిలోని ఎడపల్లి, రెంజల్, బోధన్, నవీపేట్ గ్రామాల నుండి నిరుద్యోగ యువకులు డ్రైవింగ్ మేళాకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఎడపల్లి మండలం జైతపూర్ గ్రామానికి చెందిన సుమారు 35 మంది యువకులు ఎమ్మెల్యే పార్టీ క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తులను చేసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎడపల్లి మండల మీడియా కన్వీనర్ చిన్మయ (నర్సింలు) యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

అంగన్వాడీ సెంటర్లు తనిఖీ చేసిన ఎంపీడీవో

నవతెలంగాణ-బిచ్కుంద

గత రెండు రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తుండడంతో అంగన్వాడి సెంటర్లు మూసి ఉంచకుండా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఐకెపి గ్రామ సంఘాల కార్యకర్తలకు గ్రామ కార్యదర్శులకు అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ బాధ్యతలు అప్పచెప్పారు. మండలంలోని అంగన్వాడి సెంటర్లను ఎంపీడీఓ ఆనంద్, గ్రామ కార్యదర్శి హనుమంతరావుతో కలిసి తనిఖీలు చేశారు. మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో సెంటర్‌కు వచ్చే పిల్లలకు ఉడకబెట్టిన గుడ్లు ఇవ్వాల్సి ఉండగా అక్కడ స్టాక్ లేకపోవడంతో సూపర్వైజర్ కొమురవ్వకు ఫోన్ ద్వారా వివరాలు అడిగారు. సెంటర్ల నిర్వాహణ సరిగా లేకపోవడం వల్లనే స్టాక్ లేదని తనకు స్టాక్ వివరాలు పూర్తిగా తెలపాలని ఎంపీడీఓ ఫోన్ ద్వారా సూపర్వైజర్‌కు ఆదేశించారు.

అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన ఎంపీఓ

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను మంగళవారం మండల పంచాయతీ అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. అంగన్వాడీ టీచర్లు సమ్మెలో ఉన్నందున చిన్నారులకు, గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీఓఏలను ఇన్చార్జీలుగా నియమించి అంగన్వాడి కేంద్రాలను తెరిపించారు. ఈ సందర్భంగా ఎంపీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడి విద్యార్థులకు, గర్భిణీలకు బాలింతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీఓఏలు విధులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సదాశివ్, వివోఏలు పాల్గొన్నారు.

చేరువలో ఆరోగ్య మహిళా వైద్య సేవలు



ఆరోగ్య మహిళ కేంద్రం ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-రాజంపేట్

మహిళలకు వైద్యాన్ని మరింత చేరువ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ అనే పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు రాజంపేట్ సర్పంచ్ సౌమ్య నాగరాజు అన్నారు. స్త్రీలకు అత్యంతగా ఉపయోగపడే సేవలను అందించడానికి రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళ కేంద్రం ప్రారంభం చేస్తున్నామని పేర్కొన్నారు. కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే, గంప గోవర్ధన్ సహకారంతో ప్రభుత్వం ద్వారా అందిస్తున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై అవగాహన కల్పించాలని అన్నారు. ఆరోగ్య మహిళ ద్వారా 18 సంవత్సరాల నుంచి 60 ఏండ్ల స్త్రీలకు 8 రకాల వైద్య సేవలను అందించినట్లు తెలిపారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు డాక్టర్ అస్మా ఆఫ్షన్ తెలిపారు. మహిళలు ఈ సేవలను వినిగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైద్యురాలు విజయ మహాలక్ష్మి, ఉప సర్పంచ్ శివకుమార్, హెల్త్ సూపర్వైజర్లు మంజూర్, నాగమణి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రంథాలయం శిథిలావస్థకు చేరడంతో గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పురాతన గ్రంథాలయాన్ని తొలగించి అదే స్థలంలో 32 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నూతన భవన నిర్మాణానికి సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

రిజిస్ట్రేషన్ కోసం పడిగాపులు

నవతెలంగాణ-సదాశివనగర్



తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్ కోసం మంగళవారం పలువురు రైతులు ఉదయం నుంచి పడిగాపులు కాశారు. భూముల రిజిస్ట్రేషన్‌లో భాగంగా స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు గానూ పలువురు రైతులు ఉదయం 9:30 గంటలకే అక్కడికి చేరుకున్నా. తహశీల్దార్ హిమబిందు రాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు 4 గంటల పాటు వేచి ఉన్నా. తహసీల్దార్ రాకపోవడంతో వెనుదిరిగారు.

17న కాంగ్రెస్ విజయభేరి

- తరలిరండి
- నాయకుల పిలుపు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/తాడ్వాయి/భిక్కనూర్

ఈ నెల 17న హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో జరిగే విజయభేరీని విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్, జుక్కల్ నియోజకవర్గం ఇంచార్జ్ సౌదగర్ గంగారం తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే సౌదగర్ గంగారం నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ విఠల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ్‌నాథ్ పటేల్, బాలరాంరెడ్డి, పిట్లం మండలాధ్యక్షులు జంబ్గిగా హన్మండ్లు, నిజాంసాగర్ మండల అధ్యక్షులు రవీంద ర్‌రెడ్డి, పెద్దకొడప్‌గల్ మండలాధ్యక్షులు మహింద ర్‌రెడ్డి, బిచ్కుంద మండల అధ్యక్షులు దర్పల్ గంగాధర్, జుక్కల్ మండల అధ్యక్షులు దాదారావ్ పటేల్, మద్నూర్ మండల అధ్యక్షులు పట్నాలవర్ రమేష్, డోంగ్లి మండలాధ్యక్షులు గంగారం పటేల్, జుక్కల్ నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు సౌదగర్ అరవింద్, డీసీసీ డెలిగేట్ మహిందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రణయ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తాడ్వాయి : సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

తాడ్వాయి : ఈ నెల 17న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే విజయభేరి మహాసభను విజయవంతం చేయాలని డిసిసి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తాడ్వాయి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఈనెల 17న 10 లక్షల మందితో విజయ బేరి సభను నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని కోరారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి సుభాష్‌రెడ్డి, నాయకులు ఆకిటి సుగుణాకర్‌రెడ్డి, స్వామిరెడ్డి, గైని శివాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన ఆదివారం హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించే విజయభేరి బహిరంగ సభకు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు తరలిరావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విజయభేరి సభకు సోనియాగాంధీతో పాటు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, రేవంత్‌రెడ్డి హాజరవుతారని, ఆ సమావేశంలో వివిధ వర్గాలకు చెందిన డిక్లరేషన్లు ప్రకటిస్తారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు తాటిపాముల లింబాద్రి, సిద్ధగౌడ్, సాజిద్, కర్నాల శ్రీనివాస్, నీల ఆంజనేయులు, మల్లికార్జున్, కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అంచనూర్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-దోమకొండ

మండలంలోని అంచనూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ యంకె ముజిబొద్దీన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తిర్మల్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, సర్పంచ్ సమత స్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచాల శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు పందిరి సంజీవరెడ్డి, సర్పంచ్ సమత స్వామిగౌడ్, ఉపసర్పంచ్‌లు జనగామ నరేష్, శ్రీకాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు సరైన సదుపాయాలు లేకుండా నడిపిస్తున్నారని, వాటిపైన చర్యలు తీసుకోవాలని మంగళవారం ఆర్డిఓ కార్యాలయ సిబ్బందికి గిరిజన విద్యార్థి సంఘం సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ పలు పాఠశాలలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవని పలుమార్లు మండల విద్యాధికారికి తెలిపినా చర్యలు తీసుకోవడం లేదని, తక్షణం స్పందించి సరైన సౌకర్యాలు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం సభావాత్ వినోద్ నాయక్, గణేష్ నాయక్, సుకుమార్ నాయక్, ఆనంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

నవతెలంగాణ-బోధన్

సాలూర గ్రామ పంచాయతీ సిబ్బంది సమయపాలన పాటించి గ్రామాభివృద్ధికి సహకరించాలని వార్డు సభ్యులు సరిడే సాయిలు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని కోరారు. మేజర్ గ్రామ పంచాయతీ కావడం వలన గ్రామం ఆదర్శంగా తీర్చిదిద్దేలా పంచాయతీ సిబ్బంది సమయపాలన పాటించాలని కోరారు. పలు వార్డులలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని దానిని సరిచేయాలని కోరారు.

రెండో రోజు నిరవధిక సమ్మె

నవతెలంగాణ-భీంగల్



తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం రెండవ రోజు కూడా కొనసాగింది ఈ సమ్మెకు కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ రెడ్డి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర ధరలు పెరుగుతున్న క్రమంలో చాలీచాలని వేతనాలతో ఇబ్బంందు లను ఎదుర్కొంటున్న అంగన్వాడి కార్యకర్తలకు ప్రతినెల 26వేల రూపాయలను అందించి వారికి ఈపీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు స్వామి, రమేష్, అనంతరావు తోపాటు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

వరి పొట్ట దశలో యూరియాతోపాటు పొటాష్ వేయాలి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

వరి పొట్ట దశలో యూరియాతో పాటు పొటాష్ కలిపి వేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వాజీ దు హుస్సేన్ అన్నారు. మంగళవారం మండలంలోని మనోహరాబాద్ గ్రామంలో వ్యవసాయ అధికారులతో కలిసి వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ సిఫారసు మేరకు యూరియా వాడాలని అన్నారు. వరిలో చీడపీడల నివారణకు పలు సూచనలను సలహాలను ఇచ్చారు. అనంతరం ఏ ఈ ఓ లు ఆన్లైన్లో ఎంట్రీ చేసిన పంట వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో మనోహరాబాద్ మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి దేవిక, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటేష్, భాస్కర్, శివ, రైతులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డిని గెలిపించే బాధ్యత కార్యకర్తలదే

- సమన్వయ కమిటీ సభ్యుడు లుక్క గంగాధర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని మూడోసారి బాల్కొండ ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత కార్యకర్తలదేనని బిఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు లుక్క గంగాధర్ అన్నారు. మంగళవారం మండలంలోని బషీరాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి లుక్క గంగాధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలంలో గతంలో జరగని విధంగా గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసిన పనులు, అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు ఇంటింటికి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ సక్కారం అశోక్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైకానీ మహేష్, టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ బోడ దేవేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల గోస ప్రభుత్వానికి పట్టదా..?

- రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థుల గోస ప్రభుత్వానికి పట్టదా అని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యుఐ) తెలంగాణ యూనివర్సిటీ కమిటీ నాయకులు ప్రశ్నించారు. యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ వాకటి కరుణ యూనివర్సిటీని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి కి మంగళవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ యూనివర్సిటీ అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. టీయూలో స్ట్రీట్ లైట్లు లేవని. ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, ఎన్‌సిసి ఏర్పాటు చేయాలని అన్నారు. అదనంగా గర్ల్స్ హాస్టల్ నీ నిర్మించాలని, అంబులెన్స్, డాక్టర్స్, స్టాఫ్ నర్సెస్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. లైబ్రరీని అదునికరించి 24 గంటలు విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఐఎంబి విద్యార్థులకు స్పెషల్ ఫీజును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని, తెలంగాణ యూనివర్సిటీ మాస్ కమ్యూనికేషన్లో ఎలక్ట్రానిక్ స్టూడియోను, ల్యాబ్ ఎక్విప్మెంట్స్ ని అందించే వరకు దశల వారిగా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలను కల్పించకపోతే యూనివర్సిటీలోని పరిపాలన భవనంను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు విజయ్ కృష్ణ, సాయి, రాజేందర్ పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిందే

- యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

15 ఏళ్ల నుండి తెలంగాణా యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తు, నెట్టు, స్లేట్, పీహెచ్డీ పబ్లికేషన్స్, యూజీసీ రామ్స్ రూల్స్ ప్రకారమే ఎంపికవడం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిందేనని తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షులు వి దత్తాహరి పేర్కొన్నారు. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ల 9వ రోజు దీక్ష లో భాగంగా నాన్ టీచింగ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయి గౌడ్ ఇతరులు పాల్గొని సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు. చీఫ్ ఇంజనీర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రెగ్యులరైజేషన్ వెంటనే అమలు చేయాలని అన్నారు. డీఎల్, జేఎల్ గురుకులంలో పని చేసిన కాంట్రాక్ట్ ఉపాధ్యాయు లందరినీ రెగ్యులరైజ్ చేశారుకాని, అన్ని అర్హతలు ఉన్నతమకు చేయకపోవడం బాధాకర మన్నారు. కార్యక్రమం లో డాక్టర్ వి దత్త హరి,ఆనంద్, డాక్టర్ నాగేశ్వరరావు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం నిధులు కేటయిస్తా

- ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు సన్మానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన ఎస్సీ సంఘం సభ్యులు ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఇందల్‌వాయి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోలం సత్యనారాయణ అధ్వర్యంలో మంగళవారం మార్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఎస్సీ కుల సంఘ భవన నిర్మాణంకు కోసం 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు భూమయ్య తోపాటు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే రూ.500కే సిలిండర్

- ముత్యాల సునీల్ రెడ్డి

నవతెలంగాణ-భీంగల్



మాట్లాడుతున్న సునీల్‌కుమార్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకే సిలిండర్ అందజేస్తామని కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ రెడ్డి అన్నారు. మంగ ళవారం మండలం లోని బాచన్ పల్లి, పిప్రి గ్రామాలలో పల్లె పల్లెకు, గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టి అధికారంలోకి రాగానే 2లక్షల రుణమాఫీ,15వేలు రైతు పెట్టుబడి సాయం అందజేస్తామన్నారు భూమిలేని కూలీలకు 12వేలు సాయం వంటి పథకాలను వివరిస్తూ ప్రతీ ఇంటికీ వెళ్ళి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో బుధవారం నిర్వహించనున్న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ డీఈఈ హరిచంద్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని బషీరాబాద్ సబ్ స్టేషన్లో సీజీఆర్ఎఫ్ విద్యుత్ వినోయోగదారుల పరిష్కార వేదిక ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. కమ్మర్ పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల మండల కేంద్రంలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డీఈఈ తెలిపారు.

ఫుడ్‌పాయిజన్ ఘటనపై బాద్యులపై చర్యలు తీసుకోవాలి

- విద్యార్థిసంఘాల డిమాండ్
- విద్యార్థినులకు విద్యార్థిసంఘం పార్టీల నాయకుల పరామర్శ

వతెలంగాణ-విలేకరులు



విద్యార్థినిని పరామర్శిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



వివరాలు తెలుసుకుంటున సీపీఎం నాయకులు

ఆర్మూర్ :భీంగల్ మండల కేంద్రంలోని కేజీబీవీ లో జరిగిన ఫుడ్ పాయిజన్ కు రీజినల్ జాయింట్ డైరెక్టర్ దేవసేన బాధ్యత వహించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు వి ప్రభాకర్ అన్నారు. ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థినిలకు సీపీఐ ఎం.ఎల్ ప్రజపంథా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం పరమర్శించారు. ఈ సందర్భంగా వి.ప్రభాకర్, ప్రగతిశీలరైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి బి.దేవారం, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వి.గోదావరి మాట్లాడుతూ.. విద్యార్థినులు ఫుడ్ పాయిజన్‌కు గురైనా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా కేవలం గ్రూపుల ద్వారా సమాచారం ఇవ్వడాన్ని తీవ్రంగా వారు ఖండించారు. ఈఘటనకు బాధ్యత వహిస్తూ రీజనల్ జాయింట్ డైరెక్టర్ దేవసేన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విచారణ జరిపించి బాద్యులను కఠినంగా శిక్షించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నరేందర్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు బి రాజు, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ :మంత్రి ఇలాకాలో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. బాలికలను పరమర్శించి మాట్లాడారు. భీమ్ గల్ కస్తూర్బా గాంధీ బాలికల వసతి విద్యార్థులు కలుషిత ఆహారం తిని సుమారు వందమంది అస్వస్థతకు గురయ్యారన్నారు. గతంలో రాఖీ పండుగ రోజు కూడా ఈ హాస్టల్లో విద్యార్థులు తినే ఆహారంలో బల్లిపడినా నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి ప్రశాంత్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న విద్యార్థులను కలిసి వారి యోగక్షేమాలను చూడాల్సిన బాధ్యత ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బి.రఘురాం, అమర్, నవీన్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

టివియువి, ఏఐయస్.బి ఆధ్వర్యంలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న బాలికలను పరామర్శించారు. ఈ సందర్భంగా టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ సింగ్, ఏఐయస్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ హాస్టల్లో ఆహారంలో పురుగులు పడి విద్యార్థులు ఇబ్బందిపడ్డప్పటికీ కాంట్రాక్టు ఏజెన్సీ పై చర్యలు తీసుకోలేదన్నారు.

భీంగల్ కేజీబీవీ పాఠశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్‌కు గురైన విదార్థులతో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ గతంలోని రాఖీ పండుగ రోజు ఫుడ్ పాయిజన్ అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు, ఎస్ఓ నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడటం ఆడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా కమిటీ సభ్యుడు నవీన్, దినేష్ ,నగర నాయకులు పవన్, వంశీ, నితిన్ పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. భీంగల్ కేజీబీవీ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి దేవిక డిమాండ్ చేశారు. విద్యార్థులను పరామర్శించారు. విద్యాశాఖ అధికారులు నిత్యం జిల్లాలోని అన్ని కేజీబీవీలను తనిఖీలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పవన్, సునీల్, రవీందర్,శివ సాయి, విజయ్, లహరి పాల్గొన్నారు.

కంఠేశ్వర్:ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థులను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి పరామర్శించారు. విద్యార్థునులతో వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, ఫుడ్ పాయిజన్ కి గల కారణాలపై ఆరా తీశారు.

భీంగల్ కేజీబీవీ లో విద్యార్థినిలు అస్వస్థకు గురైతే మంత్రి వేముల నిర్లక్ష్య దారుణంగా వ్యవహరించారని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. ఫుడ్‌పాయిజన్ ఘటనపై తక్షణమే డీఈవో కేజీబీవీ ఎస్ఓ లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను పరామర్శించి జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడారు. కేజీబీవీ లో విద్యార్థులకు అస్వస్థతకు గురైనా ప్రభుత్వానికి చలనం లేకపోవడం దారుణమని అన్నారు. సోమవారం రాత్రి 9:30 గంటలకు అస్వస్థకు గురైతే రాత్రి మూడున్నర గంటలకు ప్రభుత్వ ఆసుపత్రికి నిర్లక్ష్యంగా తరలించడం వల్ల విద్యార్థులకు తీవ్ర అస్వస్థతకు లోనయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కుళ్ళిన కూరగాయలతో ఎక్స్పైరి ఆయన పప్పులను పెట్టడం వల్ల విద్యార్థినిలకు విరోచనాలు అయ్యాయని అన్నారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి విద్యార్థులను కలిసి బాగోగులను అడిగి తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్, నగర కార్యదర్శి మహేష్, నాయకులు సాయి, మహేష్ పాల్గొన్నారు .

భీంగల్ కస్తూర్బా స్కూల్లో ఫుడ్ పాయిజన్‌కు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ప్రతిమారాజ్ తో కూడా ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ... ఈ సందర్భంగా పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ... కస్తూర్బా, మోడల్ స్కూల్స్, జ్యోతిబాపూలే స్కూల్స్, గురుకుల స్కూల్స్ లలో తరచూ విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని వస్తున్న వార్తలు విచారకరమని అన్నారు. ఇదే స్కూల్లో విషపూరితమైన పాలు తాగి అనారోగ్యం పాలైన సంగతి మరవకముందే మళ్లీ వంద మందికిపైగా అస్వస్థతకు గురయ్యారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరకుండా భయం కలిగే విధంగా చర్యలు ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్యాల గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు పెద్దిసూరి, బెజుగం సుజాత, నాయకులు కటారి రాములు, నల్వాల నరసయ్య, పి మహేష్, భాస్కర్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్:అస్వస్థతకు గురైన భీంగల్ కస్తూర్బా విద్యార్థులను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. సత్యానంద్, ఓ. రమేష్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరూ కోలుకుంటున్నారని వైద్యులు చెప్పారని తెలిపారు.

విద్యార్థులు కోలుకుంటున్నారు..

నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమ రాజ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

అస్వస్థతకు గురైన భీంగల్ కస్తూరి విద్యార్థులు కోలుకుంటున్నారని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ప్రతిమరాజ్ తెలిపారు. సమాచారం రాగానే అన్ని ఏర్పాట్లు చేశామని, విద్యార్థినులకు సరైన సమయంలో చికిత్సను అందించామని చెప్పారు. ఉన్నతాధికారులు సైతం ఎప్పటికప్పుడు ఫోన్ చేస్తూ విద్యార్థినిల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారని, అధికారులు స్వయంగా వచ్చి విద్యార్థినిల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారని అన్నారు. విద్యార్థిసంఘాల నాయకులు, పలుపార్టీల నాయకులు విద్యార్థినిల కుటుంబ సభ్యులు పరామర్శించారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు చేపట్టామని అన్నారు.

రూ.4వేలు జీవనభృతి ఇవ్వాలి

- బీడీ కార్మికుల ర్యాలీ, మహాధర్నా

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



అభివాదం చేస్తున్న నాయకులు

బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీలు చుట్టే కార్మికులకు, బట్టీవాలా, చెన్నివాల, సార్టర్, ప్యాకర్స్, వాచ్మెన్ తదితర నెలసరి వేతన కార్మికులందరికీ నెలకు 4000 రూపాయల జీవన భృతి ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ డిమాండ్ చేశారు. బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరికీ నాలుగు వేల రూపాయల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి బీడీ కార్మికులతో ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చౌక్‌లో మహా ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ... కార్మికులకు నెలలో పది రోజులలోపే పని దొరుకుతుందన్నారు. ఒకవైపు విపరీతంగా పెరిగిన ధరలు మరోవైపు పని దొరకకపోవడంతో బీడీ కార్మిక కుటుంబాలకు జీవనం భారం అవుతుందన్నారు. బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న నెలసరి వేతన కార్మికులకు కూడా అతి తక్కువ వేతనాలు ఉండడంతో వారి జీవనం కష్టమవుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే బీడీ పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. ప్రస్తుతం ఇస్తున్న 2016 రూపాయల జీవనభృతినీ పెరిగిన ధరలకు సరిపోవడం లేదన్నారు. జీవన భృతిపై ఉన్న ఫ్రీజింగ్ ను ఎత్తివేసి బీడీలు చేసే కార్మికులందరికీ 4000 రూపాయల జీవనభృతి అందివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్ మాట్లాడుతూ... కనీస వేతనాల చట్టం ప్రకారం ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతనాలను సవరించాలన్నారు 12 సంవత్సరాలు గడిచిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను సవరించలేదన్నారు. ధర్నాలో యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.రాజేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకన్న, ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తెన్న, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, సత్తెక్క, జిల్లా సహాయ కార్యదర్శి డి.కిషన్, కోశాధికారి లాలయ్య నాయకులు సాయరెడ్డి, లింగం, మురళి, రాజేశ్వర్, అరవింద్, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్, ఏఐపీకేఎమ్మెస్ జిల్లా అధ్యక్షుడు సాయగౌడ్, నాయకులు సాయరెడ్డి 8వేల మంది బీడీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రతి పేదవానికి సీఎంఆర్ఎఫ్

ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రతి పేదవానికిముఖ్యమంత్రి సహాయనిధి అందుతుందని రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మంగళవారం అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మంగళవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని తొర్రికొండ గ్రామానికి చెందిన ఎస్ సువర్ణకు రూ.33,500 సీఎంఆర్ చెక్కు పంపిణీ చేశారు. ఎంపీటీసీ పద్మ, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలో గల రైతు వేదికలో రెండు గ్రామాలకు ప్లాట్లను రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మంగళవారం పంపిణీ చేశారు. కంజర గ్రామానికి 65 ప్లాట్స్, సింగంపల్లి గ్రామానికి 25 ప్లాట్లు పంపిణీ చేశారు. అనంతరం కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ తాము అధికారంలోకి వస్తే నాలుగు వేల పింఛన్ ఇస్తామని కల్లబొల్లి మాటలు చెబుతున్నదని, ఇప్పటి వరకు పింఛన్లు పెంచి ఇచ్చింది కేసీఆరే,మళ్లీ ఇంకా పెంచి ఇచ్చేదీ కేసీయారే అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పేవి మోసపూరిత వాగ్దానాలేనని ఆయన విమర్శించారు. కేసీఆర్ లాంటి సీఎంను మనం గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాలని ఆయన కోరారు. డబుల్ బెడ్ రూంల నిర్మాణాలు కూడా పురోగతిలో ఉన్నాయని వాటిని త్వరలో లబ్దిదారులకు ఇస్తామన్నారు. అనంతరం ప్రోస్టింగ్ పత్రాలు అందజేశారు, కులాస్పూర్ గ్రామానికి కుమ్మరి సంఘానికి ఐదు లక్షలు, గ్రామంలో మహిళా బిల్డింగ్ మరమ్మత్తుల పనుల కోసం నాలుగు లక్షల రూపాయలు, సింగంపల్లి గ్రామంలోని గంగపుత్ర సంఘానికి నాలుగు లక్షల రూపాయలు ప్రొసీడింగ్స్ పత్రాలను కుల సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ లతా కన్నెరాం, జడ్పిటిసి కమల నరేష్, మండల అధ్యక్షులు మచ్చ శ్రీను రైతుబంధు మండల అధ్యక్షులు శ్రీనివాస్, సింగంపల్లి ఎంపిటిసి రమేష్, కోల గంగాధర్, సర్పంచ్ భారత్ , ఎంపిటిసి శ్రావణ్ , పి ఎస్ సి ఎస్ చైర్మన్ మోహన్, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు ఎంపీటీసీలు సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

విషమంగానే డీఎస్ ఆరోగ్య పరిస్థితి

- వెంటిలేటర్‌పై చికిత్స

నవతెలంగాణ-కంఠేశ్వర్

సీనియర్ నాయకులు మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. మంగళవారం ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి వర్గాలు బులిటెన్ విడుదల చేయగా.. ఆయన ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగానే ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఆయన శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారని, వయసు రీత్య సమస్యలతో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. ఆస్తమా, కిడ్నీల సమస్య, బీపీ పడిపోయిందని తెలిపారు. వెంటిలేటర్‌పై ఉంచి ప్రస్తుం చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు.

ప్రభుత్వ స్కూల్లో మధ్యాహ్న పథకానికి బదులు నాసిరకం భోజన పథకం అమలు



అన్నంప్లేట్లతో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రభుత్వ స్కూల్లో మధ్యాహ్న పథకానికి బదులు నాసిరక భోజనం పథకం అమలు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శంకర్ భవన్ హై స్కూల్ నందు మధ్యాహ్న భోజనం సరిగ్గా వండటం లేదని ప్లేట్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నగర ఉపాధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలోగల శంకర్ భవన్ హైస్కూల్లో కొన్ని రోజులుగా మధ్యాహ్న భోజనం సరిగ్గా వండడం లేదని విద్యార్థులు మొరపెట్టుకున్న పరిస్థితుల్లో మాత్రం మార్పు రావడం లేదన్నారు. అలాగే అక్కడున్న స్కూల్ సిబ్బంది ,మధ్యాహ్న భోజన సిబ్బందికి పలు సందర్భాల్లో సరిగ్గా భోజనం పెట్టాలని చెప్పిన రెండు, మూడు రోజుల వరకు భోజనాన్ని బాగా చేస్తూ తిరిగి యధావిధిగా నాసిరకంగా భోజనం వండుతూ విద్యార్థులకు పెట్టడం వల్ల చాలామంది విద్యార్థులు పస్తులు ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మంగళవారం అన్నం పలుకు గా వండటం వలన దాదాపు 30 మంది విద్యార్థులు తినలేదన్నారు. కొంతమంది ఇంటి నుంచి భోజనాన్ని తెచ్చుకొని తిన్నారన్నారు. దీనిపై నిజామాబాద్ ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, స్పందించిన ఎంఈఓ కు తెలుపగా భోజనం సరిగ్గా పెట్టాలని మధ్యాహ్న భోజన సిబ్బందికి తెలిపారని అన్నారు. మార్పులేకపోతే కలెక్టర్ కార్యాలయం ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో నగర నాయకులు బాబు, రాజు, రాహుల్, విద్యార్థులు పాల్గొన్నారు.

యాదగిరి గుట్టకు బస్సు ఏర్పాటు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని సిద్దుల గుట్ట దర్శనంతో పాటు యాదగిరి గుట్ట దైవ దర్శనంకు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మంగళవారం బస్సు ఏర్పాటు చేశారు. స్వయంగా బస్సు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు సిద్ధులగుట్ట సేవ సమితి వారు యాదగిరిగుట్ట చరిత్రాత్మక కట్టడం దైవ దర్శనానికి వెళ్లే భక్తులకోసం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సొంత ఖర్చులతో బస్ ఉచితంగా ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమని అన్నారు.

బంజారా దుస్తుల పరిశ్రమ స్థాపనకు భూమిపూజ



నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలోని మర్రితండ గ్రామ పరిధిలో కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ హైదరాబాద్ వారిచే బంజారా మహిళల దుస్తుల తయారీ మిల్క్ చిల్లింగ్ మిషన్ స్థాపనకు భూమిపూజ చేసినట్లు ఆ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా మహిళలు యువకుల సాధికారిక కోసం ఈ పరిశ్రమ దోహదపడుతుందన్నారు. దీని నిర్మాణ వ్యయం రూ.1.47 కోట్లతో నిర్మాణ పనులను చేపడుతున్నట్లు రెండు నెలల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో పండుగను చేసుకోవాలి



నవతెలంగాణ-భిక్కనూర్

రానున్న వినాయక చవితి, మిలాన్ దుబీ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై సాయికుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని జంగంపల్లిలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వినాయక మండప నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలని, విగ్రహాల వద్ద పోలీస్ నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే గ్రామంలో దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు యాదవ్, డిసిసిబి డైరెక్టర్ సిద్ధి రాములు, ఎంపీటీసీ యశోద కృష్ణయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పుల్లూరి శివలింగం, గ్రామ ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అడిగినవన్నీ ఇచ్చా.. ఇప్పుడు మీరే బాకీ

- మరోసారి ఆశీర్వదించాలి : స్పీకర్

నవతెలంగాణ-వర్ని

'గ్రామంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఎవరి బాధ్యతలు వారు సమర్ధవంతంగా నిర్వహిస్తే ఎలాంటి సమస్యలు ఉండవు. గత ఐదేండ్లలో నియోజకవర్గంలో అడిగిన వారందరికీ అవసరమైన పనులను మంజూరు చేశాను. ఇప్పుడు మీరు నాకు బాకీ. వచ్చే ఎన్నికలలో అందరూ మంచి మనస్సుతో నన్ను ఆశీర్వదించాలని కోరుతున్నా..' అని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని శంకోరా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల మంగళవారం ఆయన శంకుస్థాపనాలు, ప్రారంభోత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లాగే దేశంలో 28 రాష్ట్రాలకు ముఖ్యమంత్రులు ఉన్నారని, ఆ రాష్ట్రాలలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.



మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

దీంతో దేశం చూపూ తెలంగాణ రాష్ట్రం మీద ఉందని అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ కూడా లేవని అన్నారు. పూర్వ కాలంలో రాజులు వ్యవసాయం కోసం చెరువులు తవ్వించారు, లోకంలో మంచి కోసం దేవాలయాలు నిర్మించారు.

150 కోట్లతో జాకోర-చందూరు ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తున్నాం. ఈ పథకం ద్వారా 11,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని, రూ. 200 కోట్లతో సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మిస్తున్నాం. దీని ద్వారా 14,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని, వానాకాలం నాటికి పనులు పూర్తి చేసి రైతులకు నీళ్ళు అందిస్తామని తెలిపారు.భూగర్భజలాలు పెరగడానికి మంజీర నదిపై చెక్ డ్యాంలు నిర్మించి వ్యవసాయ రంగానికి 24 గంటల కరంటు సరఫరా అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం లో ఎంపీపీ మేక శ్రీలక్ష్మి. విరాజ్, జడ్పీటీసీ హరిదాస్, వైస్ చైర్మన్ గోపాల్, మండల అధ్యక్షులు గిరి, పి ఏ సి ఎస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, వైస్ ఎంపీపీ దండ్ల బాలరాజ్, సర్పంచ్ ల అధ్యక్షులు సత్తిబాబు, సత్యనారాయణ, శ్రీనగర్ రాజు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెగా మీనరాల్ ఇండస్ట్రీ ప్రారంభం

జకోరా గ్రామంలో డిక్కీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రవేట్ రా మెటీరియల్ ఇండస్ట్రీని స్పీకర్ ప్రారంభించారు. దళిత వెనుకబడిన వర్గాల యువకులు ఇలా మంచి ఇండస్ట్రీ ల ఏర్పాటు చేసుకొని ఉపాధి అవకాశం పొందడానికి ఆదర్శం అని అన్నారు. ఉద్యోగం కన్న ఉపాధి పొందేలా కంపెనీలు పెట్టితే పది మందికి ఉపాధి కల్పించిన వారుగా ఉంటామని అన్నారు. ఇండస్ట్రీ ని ఏర్పాటు చేసిన్న రమేష్ బాబు ను అభినందించారు. దళిత బంధుతో ఎందరో రాష్ట్రంలో ఉపాధి పొంది ఇంతరులకు అవకాశం కలిపిస్తున్నారని అన్నారు. తెలంగాణ లో వ్యవసాయం తో ఇండస్ట్రీ లు పెరిగింది అని పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత తేవాలి

నవతెలంగాణ-లింగంపేట్

ఎస్సీ వర్గీయులపై పార్లమెంట్లో చట్టబద్ధత తేవాలని అందుకు ఎస్సీలను ఢిల్లీకి తీసుకెళ్లాలని ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్ కు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు బీఎన్ రమేష్‌కుమార్ ఆదేశానుసారం 2018 నుంచి 22వరకు పార్లమెంట్లో ఎస్సీ వర్గీయులపై జరిగే పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించాలని ఆదేశించడంతో ఆదేశానుసారం ఎమ్మెల్యేగా వినతిపత్రం సమర్పించామన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఏబిసిడి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చినప్పటికిని ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలైనా మాదిగ, మాదిగ ఉపకులాలను పట్టించుకోలేదని ఆయన మండిపడ్డారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-భిక్కనూర్

మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 12 మంది ఉపాధ్యాయులను మంగళవారం పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గాల్‌రెడ్డి, సర్పంచ్ తునికి వేణు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవార్డులు అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పద్మ నాగభూషణంగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లూరి హనుమంత్‌రెడ్డి, వైస్ చైర్మన్ పురాం రాజమౌళి, మండల విద్యా వనరుల అధికారి ఎల్లయ్య, ఎంపీఓ ప్రవీణ్ కుమార్, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసచారి, గిరిధర్, పిఆర్టియు బాధ్యులు మధుసూదన్‌రెడ్డి, బాపురెడ్డి, శ్రీనాథ్, ఊర్మిళ మండల ఉపాధ్యాయులు పిఆర్‌టియు నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లులు సకాలంలో చెల్లించాలి

- సంఘం జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి



వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఎడపల్లి

మధ్యాహ్న భోజన బిల్లులు సకాలంలో చెల్లించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి తెలిపారు. ఎడపల్లి మండల కార్యాలయంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు మండల విద్యాశాఖ అధికారి రామారావుకు వినతిపత్రాన్ని సమర్పించారు. 6 నుంచి 8వ తరగతి వరకు చదువుకుంటున్న బాలబాలికలకు మాత్రమే బిల్లులు వస్తున్నాయని తెలిపారు. తొమ్మిది, పది తరగతి చదువుతున్న బాలికలు మధ్యాహ్నం భోజనం చేస్తే బిల్లులు సకాలంలో రావడం లేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించి బకాయి వేతనాలను వెంటనే మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు దేరాడి లక్ష్మి, సావిత్రి, గంగామని, సాయమ్మ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ ఇంచార్జ్ ఏపీఎంగా ఎస్.భాస్కర్

నవతెలంగాణ-రెంజల్

మండల ఐకెపి ఇన్చార్జి ఏపిఎంగా కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఎస్.భాస్కర్‌ను నియమించారు. నవీపేట్ మండలం ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న భూమేశ్వర్‌గౌడ్‌కు ఇన్చార్జి బాధ్యతలను అప్పగించగా ఆయన ఇన్చార్జ్ ఏపిఎంగా బాధ్యతలను నిర్వహించలేనని పేర్కొనడంతో, ఇన్చార్జి ఎపిఎం బాధ్యతలను భాస్కర్‌కు అప్పగించారు.

శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో పూజలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో శ్రావణ మాస చివరి మంగళవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో వేకువజామున మూలభావి నుంచి నీరు తెచ్చి ఆలయాన్ని శుభ్రం చేసి, స్వామివారికి సింధూర పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో, ఆలయ కమిటీ భక్తుల సౌకర్యార్థ అన్ని ఏర్పాట్లను చేసింది. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు, సందర్శకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాలతి సంతోష్ గుప్తా, ఎంపీపీ దశరథ్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఇస్సాయిపేట బైరయ్య, రాజేందర్ గౌడ్, ఆలయ ఈవో ప్రభువు రామచంద్రం, సిబ్బంది సురేందర్, నాగరాజు, పూజారులు శ్రీనివాస్ శర్మ, పడిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద బంద్ ప్రశాంతం

నవతెలంగాణ-బిచ్కుంద

సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చిన ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం బిచ్కుంద మండల కేంద్రంలో వ్యాపార సముదాయాలు మూసివేసి స్వచ్ఛందంగా బంద్ పాటించారు. అనంతరం కొత్త బస్టాండ్ ముందర ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. హిందూ వాహిని సంయోజక్ సాయి మాట్లాడుతూ తమిళనాడులో హిందువుల ఓట్లతో గెలిచి ప్రజాప్రతినిధి స్థానంలో ఉండి సనాతన ధర్మం పైన మాట్లాడిన మాటలు సమంజసం కాదని భారతదేశంలో తమకు ఇష్టం వచ్చిన ధర్మాన్ని పాటించవచ్చని ఇతరుల ధర్మాన్ని కించపరచడం సరికాదన్నారు. ఉదయనిధి స్టాలిన్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి విష్ణు, బసవరాజ్, గజానంద్ రెడ్డి, సాయిని, బసవరాజ్, సుచిత్‌కుమార్, జాదవ్ సంజయ్, పత్తి రమేష్, శ్రీకాంత్ ఉన్నారు.

పంటలు పరిశీలన

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామ పరిధిలో వరి, మొక్కజొన్న, సోయాబీన్ పంటలను మండలవ్యవసాయ అధికారి నరేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ షోయబ్ అహ్మద్, రైతులు పాల్గొన్నారు.

మహిళలు లేని సృష్టి లేదు

- ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్/సదాశివనగర్/రాజంపేట్

భారతదేశంలోని 28 రాష్ట్రాల్లో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో సగభాగం సృష్టికి ప్రతి సృష్టి అయినా మహిళలకు సరైన గౌరవం దక్కడం లేదన్నారు. నేటి సమాజంలో ముఖ్యంగా మహిళలకు ఆరోగ్యపరంగా గౌరవం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కొరకు ఆరోగ్యం మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు 8 రకాల ఆరోగ్య సమస్యలు సరైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య సమస్యలను గుర్తించి డైరీ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తారని తెలిపారు. ఇప్పటికీ తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కేసీఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు ఆర్థికసాయంతో పాటు కేజీ టు పీజీ ఉచిత విద్య మహిళలకు అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళల కొరకు కళ్యాణ లక్ష్మి, వితంతు పింఛన్, ఒంటరి మహిళ పింఛన్ తదితరాలు అందిస్తున్నట్టు తెలిపారు. బీడీ కార్మికులకు సైతం బతుకు మీద భరోసాను కల్పించిన ప్రభుత్వం ముఖ్యమంత్రి నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. మహిళ ఆరోగ్య సమస్యలను గుర్తించడంలో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వారధిగా ఉంటూ సేవలు చేయాలన్నారు. గతంలోని కరోనా సమయంలో ఆరోగ్య సిబ్బంది చేసిన సేవలు మరువలేనివి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పోరేట్ ఆసుపత్రిని మించిన వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. దీనికి నిదర్శనమే ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవుతున్న నార్మల్ డెలివరీలు అని ఆయన అన్నారు. ఇండియాలోని అత్యుత్తమ ఆరోగ్య అవార్డు బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి వచ్చిందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన ఆసుపత్రిలోని రిబ్బన్ కట్ చేసి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి సమస్యలను ఆయన స్వయంగా పరిశీలించారు. భవనానికి సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొళ్ళు లావణ్య, ఎంపీపీ గరీబున్నీసాసహీం, జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్, ఉపవైద్యాధికారి శోభారాణి, మండల వైద్యాధికారి హిమబిందు, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బండి రాజయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సర్పం నాయక్, సర్పంచులు రామ్‌రెడ్డి, పోచయ్య, నర్సింలు, సాయగౌడ్, నాగరాజు, లక్ష్మణ్, గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దివిటి రమేష్, యూత్ మండలాధ్యక్షుడు నరేష్, యువ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



లింగంపేట్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

కాంట్రాక్టర్ పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం..

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతులు సక్రమంగా జరపలేదని కాంట్రాక్టర్ తీరుపై ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతులకు రూ.18లక్షల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు పనులు అసంపూర్తిగా జరిగాయని, ఎందుకు పూర్తి చేయలేదని కాంట్రాక్టర్ తీరుపై మండిపడ్డారు. ప్రతిరోజు వందలాదిమంది వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాల నుంచి వస్తున్న కనీసం భవన నిర్మాణ మరమ్మతులో జాప్యం, విద్యుత్, కలర్ విండోస్ ఎందుకు ఏర్పాటు చేయలేదని కాంట్రార్టర్‌ను ప్రశ్నించారు. అదేవిధంగా గర్భిణీలు, బాలింతల కోసం, కాన్పుల కోసం ఏర్పరచిన గదిలో వెళ్లి చూసేసరికి గోడలకు మార్బుల్ టైల్స్ ఊడిపో వడంతో ఎవరు పనిచేశారు?, నిర్లక్ష్యం వహిస్తున్నారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులు ఎలా ఉంటారని ఆయన అధికారులను ప్రశ్నించారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.

ఆరోగ్య మహిళ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..

సదాశివనగర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆరోగ్య మహిళ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎం.పి.పి గైని అనుసూయ, జడ్పీటీసీ కమిలి నర్సింలు, సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, బి.ఆర్.యస్. మండ లాధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్‌రెడ్డి, నాయకులు ఏలేటి భూంరెడ్డి, అల్తాఫ్, గాదారి అశోక్‌రెడ్డి, బీర య్య డాక్టర్ ఆస్మా అఫ్షిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి..

మండలంలోని ఆశకార్యకర్తలు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజల సురేందర్‌కు వినతిపత్రం అందించారు. మంగళవారం సదాశివనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

హనుమాన్ బిక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే..

రాజంపేట్ : మండలంలోని బసవన్నపల్లి గ్రామంలో హనుమాన్ మాల వేసుకున్న భక్తుల ఆహ్వానం మేరకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ మంగళవారం బసవన్నపల్లిలో గల బసవేశ్వర ఆలయం వద్ద హనుమాన్ బిక్షలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హనుమాన్ మాల ఎంతో పవిత్రమైనదని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో హనుమాన్ భక్తులు రమేష్ రెడ్డి, గడ్డం రాజిరెడ్డి, సంతోష్‌రెడ్డి, బండారి శ్రీనివాస్, ఏనుగు సాయిరెడ్డి, హనుమంతు గారి బాల్‌రెడ్డి, లక్ష్మపత్ని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే అభివృద్ధి

- ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-రాజంపేట్/దోమకొండ

ఐక్యమత్యంతోనే శివాయిపల్లి గ్రామం అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పేర్కొన్నారు. మండలంలోని శివాయిపల్లి గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా మొదటగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం స్ట్రీట్ లైట్లు ప్రారంభించి ముదిరాజ్ సంఘ ప్రహరి గోడను ప్రారంభించారు. అనంతరం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా సుమారు 57లక్షల 90వేల రూపాయలతో నిర్మించిన రెండు పాఠశాల గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శివాయిపల్లిలో పాఠశాల అదనపు గదులను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. గతంలో మూతబడిన పాఠశాలను గ్రామస్తుల సహకారంతో సర్పంచ్ విట్టల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముధం స్వామి ఎంతో కష్టపడి పాఠశాలను పునప్రారంభించారని, పాఠశాలలో విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో ఉంటున్నారని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని అదేవిధంగా పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, ఇందుకుగాను తలమడ్ల, శివాయిపల్లి మధ్య మాలపోచమ్మ నుంచి రెండు కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డుకు 20 రోజుల్లో సాంక్షన్ అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎంపీపీ లింగాల స్వరూప కృష్ణమూర్తి, జడ్పీటీసీ కొండా హనుమాన్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిక్కజీ బల్వంతరావు, సర్పంచ్ విట్టల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు జూకంటి మోహన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నల్లవెల్లి అశోక్, ఎస్ఎంసి చైర్మన్ బాలరాజ్, ఎంపీటీసీ బాలరాజ్, గ్రామ అధ్యక్షుడు బక్కి లింగం, వీడీసీ రామారావు, బిఆర్ఎస్ గ్రామ సెక్రటరీ గంగారెడ్డి, సీనియర్ నాయకులు కమలాకర్‌రావు, నరేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రభుత్వం..

దోమకొండ : మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత ప్రజలకు పరిపాలన సౌలభ్యంగా మారిందని, సీఎం కెసిఆర్ రాష్ట్రం ఏర్పాటుతో నూతన జిల్లాలు ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు తప్పాయని తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో దోమకొండలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయానికి తరలించారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే దోమకొండలో తిరిగి పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని మళ్లీ ప్రారంభం చేసుకున్నామని తెలిపారు. అనంతరం దోమకొండ పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ అధికారిగా ఎస్.మురళి పదవీ బాధ్యతలు స్వీకరించారు.



రాజంపేట్ : ప్రారంభించిన గదులను పరిశీలన

అనంతరం ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమిక్ చైర్మన్ జిల్లా అధ్యక్షులు ఎం.కే ముజుబుద్దీన్, జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, మండల అధ్యక్షుడు గాంధ్ర మధుసూదన్‌రావు, జడ్పిటిసి తీగల తిరుమలగౌడ్, ఎంపీపీ కానుగంటి శారద నాగరాజ్, సిడిసి చైర్మన్ ఐరెని నరసయ్య, భిక్కనూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కుంచాల శేఖర్, సర్పంచ్ అంజలి శ్రీనివాస్, బిబిపేట ఎంపీపీ పసులాది బాలమని, ఎంపీటీసీలు, కోట సదానంద, కడారి రమేష్, ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్, వార్డు సభ్యులు బొమ్మెర శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పెంపకం కోసం దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-బోధన్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో భాగంగా బోధన్ మండలంలో ఆసక్తిగల రైతుల నుంచి పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బోధన్ ఎంపీడీఓ పర్భన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో 100శాతం నిధులతో పండ్లతోటల పెంపకం కొరకు ఆసక్తి గల రైతులు తమ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయం లేదా సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ లేదా సంబంధిత హార్టికల్చర్ అధికారికి లేదా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు. పండ్ల తోటల పెంపకం కోసం మూడు సంవత్సరాల వరకు రైతులకు పూర్తిస్థాయి మెయింటెనెన్స్ ఛార్జీలు, మొక్కల కొనుగోలు చార్జీలు, ఉపాధి హామీ నిధుల నుండి చెల్లించబడతాయని తెలిపారు. కావున ఆసక్తి ఉన్న రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని బసవన్నపల్లి గ్రామానికి చెందిన లింగంకు మంగళవారం బసవన్నపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధిని బీఆర్ఎస్ మండల సెక్రెటరీ బాలరాజురెడ్డి, గ్రామ అధ్యక్షులు గంగారెడ్డి అందజేశారు. అందులో భాగంగా లక్ష రూపాయలు చెక్కును వారు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామ్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, గడ్డం రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధరాములు, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, రామ్‌రెడ్డి, సాయిరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

- రోగాల బారిన ప్రజలు



అస్తవ్యస్తంగా డ్రయినేజీ

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. మండలంలోని 26 గ్రామపంచాయతీలుగా కొలువు తీరుతున్నాయి. అయినప్పటికీ మండలంలో పారిశుధ్య నిర్వహణ పనులు పడకేశాయి. పంచాయితీలలోని వార్డుల మురికి కాలువలలో చెత్తా , చెదారం చేరి నీరు నిల్వ ఉండడంతో దుర్గంధం వ్యాప్తి చెంది అందులో దోమలు క్రిమి కీటకాలు తయారై ప్రజలకు కుట్టడం వల్ల డెంగ్యూ , మలేరియా , విరేచనాలతో ప్రజలు అల్లాడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారు. మురికి కాలువలు నిండటంతో పందులు సైతం స్వైర విహారం చేస్తు దుర్భర స్థితిలో దుర్వాసన వెదజల్లుతున్నప్పటికీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు కరువయ్యాయి. ఇటీవల నిర్వహించిన మండల సభలో స్థానిక అధికార పార్టీ జడ్పిటిసి సభ్యులు మండలంలో పారిశుధ్య నిర్వహణ పై అధికారులు సరిగ్గా నిర్వహించటం లేదని అధికారుల తీరుపై మండిపడుతూ ఆరోపించారు. అయినప్పటికీ మండల , జిల్లాస్థాయి అధికారులలో చలనం లేకపోవడం దురదృష్టకరమని కొందరు భావిస్తున్నారు. ఇకనైనా మండలంలో పారిశుధ్యము పై ఉన్నతాధికారులు దృష్టి సారించి మురుగు నీటి నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని మండల ప్రజలు కోరుచున్నారు.